## క్లుప్తంగా

### క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

నందలూరు(రాజంపేట) : క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ఎంఈఓ లంకా యగారి నాగయ్య అన్నారు. గురువారం స్థానిక జెడ్పీ హైస్కూల్(నందలూరు)లో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలను ఆయన ప్రారంభించారు. అయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. పీడీ కృష్ణయ్య, నాగిరెడ్డిపల్లె హెచ్‌ఎం జయలలితకుమారి, నందలూరు హైస్కూల్ ఇన్‌చార్జి రౌఫ్‌బాషా, పీఈటీలు విశ్వనాథ్, గౌరి, సుస్మిత, గణేష్, సునీత, సరిత, రత్న, జగన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బీకేఎంయూ మహాసభలను జయప్రదం చేయండి

రాయచోటి అర్బన్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి తోపు క్రిష్టప్ప పిలుపునిచ్చారు. ఈనెల 17, 18 తేదీలలో రైల్వే కోడూరులో సభలు జరుగనున్నాయన్నారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మహాసభల కరపత్రాలను ఆయన సంఘం నేతలతో కలసి విడుదల చేశారు.

### ఈయూ గుర్తింపు సంబరాలు

రాజంపేట : ఏపీపీటీడీ ఎంప్లాయీస్ యూనియన్‌కు ప్రభుత్వం గుర్తింపు కల్పించడంపై గురువారం రాజంపేట ఆర్టీసీ డిపోలో సంబరాలు నిర్వహించారు. ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలను తెలియచేస్తూ స్వీట్లు పంచిపెట్టారు. బాణాసంచాలను కాల్చారు. కార్యక్రమంలో ఈయూ జోనల్ సెక్రటరీ మోడపోతుల రమణయ్య, ఉపాధ్యక్షుడు ఎం.రమణయ్య, జిల్లా సెక్రటరీ బీసీ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులలోని ప్రతిభను వెలికితీయండి

వీరబల్లె (రాయచోటి టౌన్) : విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని ప్రోత్సహించాలని వీరబల్లె ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ మైదానంలో మండల స్థాయి క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో గాలివీటి వీరనాగిరెడ్డి, ఎంపీడీఓ మల్లీశ్వరి, మండల వైద్యాధికారి వినయ్‌బాబు, ఎంఈఓ కృష్ణయ్య, ఉపాధ్యాయులు, క్రీడా కన్వీనర్లు పాల్గొన్నారు.

### క్రీడా సామగ్రి అందజేత



క్రీడా సామగ్రిని అందజేసిన సాయివికాస్ రెడ్డి

ఓబులవారిపల్లె : ముక్కావారిపల్లె ఉన్నత పాఠశాలలో బుధవారం ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముక్కా సాయివికాస్ రెడ్డి మండలస్థాయి క్రీడా పోటీలకు రూ. 45 వేలు విలువజేసే క్రీడా సామగ్రిని ఉచితంగా అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బత్తిన బుజ్జమ్మ, స్థానిక సర్పంచ్ అరవ శ్రీధర్, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కుక్కలదొడ్డి దర్గాలో ప్రత్యేక పూజలు**

రైల్వేకోడూరు అర్బన్ : కుక్కల దొడ్డివద్ద ఉన్న దర్గాలో బుధవారం ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులు సాయివికాస్ రెడ్డి తదితర నాయకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శెట్టిగుంట, కుక్కలదొడ్డి ముస్లింల ఆహ్వానం మేరకు ఆయన ప్రార్థనల్లో పాల్గొన్నారు.

**సన్మానం**

చిట్వేలి : ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముక్కా సాయివికాస్ రెడ్డి బుధవారం మండల పరిధిలోని మైలపల్లిలో ముద్దా అభిషేక్ రెడ్డిని, ఆయన తల్లి రాధికారెడ్డి, తండ్రి రవికుమార్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. లెఫ్టినెంట్ కల్నల్‌గా ఎంపిక కావడం పట్ల అభిషేక్‌రెడ్డిని ఆయన అభినందించారు.

### డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీపై అవగాహన కల్పించండి

నందలూరు(రాజంపేట) : డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా వక్ఫ్ బోర్డు సెక్రటరీ సయ్యద్ అమీర్ అన్నారు. నాగిరెడ్డిపల్లె సచివాలయం-3లో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ కింద పలు అనారోగ్యాలకు ఉచితంగా చికిత్స పొందవచ్చునన్నారు. ఆరోగ్యశ్రీ వల్ల ఎందరో ప్రాణాలు కాపాడుకోగలుగుతున్నామన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిని 3257 రోగాలకు వర్తింపజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. ఎంఎల్‌ఓ శ్రీనివాస మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యశ్రీకి సంబంధించి యాప్‌పై అవగాహన కల్పించాలన్నారు.

### ఎస్‌జీఎఫ్ షెడ్యూల్ విడుదల

రాయచోటి టౌన్ : నియోజకవర్గ స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల షెడ్యూల్‌ను అన్నమయ్య జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వసంతకుమారి, కోఆర్డినేటర్ జగదీశ్వరయ్యలు బుధవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఈ నెల 16వ తేదీన రాయచోటిలోని మాసాపేట జెడ్పీహెచ్‌ఎస్ మైదానంలో కబడ్డీ, ఖోఖో, టెన్నీకాయిట్, బాల్ బ్యాడ్మింటన్, 20న రాయచోటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాలీబాల్, త్రోబాల్, షటిల్ క్రీడలను నిర్వహిస్తారు. 21న ఇదే మైదానంలో యోగా, అథ్లెటిక్స్‌కు సంబంధించి డిస్క్ త్రో, జావెలిన్ త్రో, షార్ట్‌పుట్, 100 మీటర్ల పరుగు పందెం నిర్వహిస్తామన్నారు.

# సంక్షేమ పాలనకు ప్రజాశీస్సులు మెండు

- అర్హులకు సిఫార్సు లేకుండానే పథకాలు
- లబ్ధిదారులకు పింఛన్లను అందజేసిన ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది



పుల్లంపేట: పింఛన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముస్తాక్



రాజంపేట: నందలూరు మండలంలో పింఛన్లను అందజేస్తున్న నాయకులు

నందలూరు(రాజంపేట) : సంక్షేమ పాలనకు ప్రజలు మళ్లీ పట్టం కట్టనున్నారని నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతీ సర్పంచి జంబు సూర్యనారయణ, జిల్లా వక్ఫ్ బోర్డు జిల్లా సెక్రటరీ సయ్యద్ అమీర్ అన్నారు. గురువారం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతీ పరిధిలోని సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అన్ని వర్గాలకు మేలు చేకూరేలా కార్యక్రమాలను ఈ నాలుగేళ్లలో తీసుకొచ్చి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. వైద్యం, విద్యలో నూతన ఒరవడి సృష్టించారన్నారు. ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వం చూపుతున్న ప్రత్యేకత, దేశంలో ఏ రాష్ట్రంలో లేదన్నారు. దేశానికే మోడల్ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజారోగ్యం కోసం తీసుకొచ్చిన తీరుతెన్నులు అభినందనీయమన్నారు. పేదల ప్రజలు జగనన్న తీసుకొస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వలంటీర్లు, వైద్యసిబ్బంది జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. గడప గడపకు జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యాలను చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఆకేపాటి రమేష్‌రెడ్డి, ఎస్ఆర్ఐ చలపతి, సచివాలయ వెల్ఫేర్ శారద, వీఆర్ఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

**పుల్లంపేట మండలంలో..**

పుల్లంపేట : మండలంలోని అప్పారాజుపేట గ్రామం పంచాయతీలో మండల కన్వీనర్ ముస్తాక్ ఆధ్వర్యంలో ఎనిమిది మందికి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్తాక్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, కుల మతాలు, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముత్తయ్య, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన ఫించన్‌ల పంపిణీ**

రాజంపేట రూరల్ : నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్‌లను సర్పంచ్ చాపల సుభాషిణీ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండల పరిధిలోని మందరం గ్రామ సచివాలయంలో బుధవారం 30 మంది లబ్ధిదారులకు సర్పంచ్ నగదును అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చి అండగా ఉంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్‌రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు చాపల చినబాబు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

**రైల్వేకోడూరులో..**

రైల్వేకోడూరు అర్బన్ : మండల వ్యాప్తంగా కొత్తగా మంజూరైన పింఛన్లను బుధవారం స్థానిక నాయకులు, వలంటీర్లు లబ్ధిదారుల ఇంటివద్దకు వెళ్లి కొత్తగా వచ్చిన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ పాలనలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు సక్రమంగా వారి ఇంటివద్దకే అందించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ రౌఫ్, రత్తయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

**ఓబులవారిపల్లెలో..**

ఓబులవారిపల్లె : మండల వ్యాప్తంగా కొత్తగా మంజూరైన పింఛన్లను ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు బుధవారం పంపిణీ చేశారు. చెన్నరాజుపోడు గ్రామంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ సుంకేసుల రఫీ, స్థానిక సర్పంచ్ ఇబ్రహీం, కొత్త పింఛన్లను అందజేశారు. ముక్కవారిపల్లె గ్రామంలో సర్పంచ్ అరవ శ్రీధర్, బొమ్మవరంలో సర్పంచ్ లౌడి గంగురాజు కొత్తగా మంజూరైన వైఎస్సార్ పింఛన్ కానుకను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రైల్వేకోడూరు అర్బన్: లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న నాయకులు



ఓబులవారిపల్లె: పింఛన్ కానుకను పంపిణీ చేస్తున్న సుంకేసుల రఫీ



రాజంపేట రూరల్: నూతన పింఛన్‌లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సుభాషిణీ

### ఈహెచ్‌ఎస్ స్టీరింగ్ కమిటీలో ఆపస్‌కు సభ్యత్వం

రాయచోటి టౌన్ : ఈహెచ్‌ఎస్ స్టీరింగ్ కమిటీలో ఆపస్‌కు సభ్యత్వం కల్పించడంపై రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఈ మేరకు ఆపస్ జిల్లా అధ్యక్షుడు కె. రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహులు ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు సంబరాలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలు తీరును సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఉండే ఈహెచ్‌ఎస్ స్టీరింగ్ కమిటీలో ఆపస్ సంఘం ఉపాధ్యాయులకు అవకాశం కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు.

### ఓటరు జాబితా పక్కాగా ఉండాలి



మాట్లాడుతున్న రాజంపేట ఆర్డీఓ రామకృష్ణారెడ్డి

రాజంపేట : రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరు లిస్టు పక్కాగా ఉండాలని రాజంపేట ఆర్డీఓ రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆర్డీఓ సభా భవనంలో రాజకీయ పార్టీల నాయకులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడంలో బాధ్యతయుతంగా వ్యవహరించాలన్నారు. ఓటుకు ఆధార్ లింక్‌ను బట్టి గుర్తించాలన్నారు. అనవసరంగా ఓట్ల తొలిగింపు చేయరాదని, పక్కా ఆధారాలు ఉంటేనే ముందుకెళ్లాలన్నారు. ఓటర్ల నమోదుకు సంబంధించి నిరంతర పరిశీలనలు ఉండాలన్నారు. ఇందులో నందలూరు, ఒంటిమిట్ట, సిద్దవటం తహసీల్దార్‌లు సత్యానందం, మాధవీలత, లక్ష్మీదేవి, రాజంపేట, వీరబల్లి, సుండుపల్లె డీటీలు లవన్, సుజాత (ఎన్నికల డీటీ), గోపి, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

- రాష్ట్రంలో వ్యవసాయానికి పెద్దపీట
- రాష్ట్ర ఉద్యాన సలహాదారు ప్రసాద్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్‌రెడ్డి

రైల్వేకోడూరు : దేశంలో ఎక్కడా లేని విధంగా, ఏ రాష్ట్రమూ చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉందని, ఏ ఒక్క రైతుకూ కష్టం రానివ్వకుండా చూసుకుంటున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అని రాష్ట్ర ఉద్యాన సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మండల సభా భవనంలో వ్యవసాయ అధికారులు, ఆర్బీకే సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లలో రైతుల కోసం ప్రభుత్వం 1.70 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసిందన్నారు. పంటల బీమా మొదలు, మద్దతు ధర వరకు వ్యవసాయ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తేవడం ద్వారా రైతుకు చేదోడు వాదోడుగా నిలిచామన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం దేశంలోనే అతిపెద్ద విప్లవాత్మక మార్పు అన్నారు. రైతుల ప్రతి అడుగులోనూ రైతులకు అండగా తోడుగా ఉంటూ వారిని చేయి పట్టుకుని నడిపిస్తున్న వ్యవస్థ గ్రామ స్థాయిలోనే కనిపిస్తోందన్నారు. ప్రతి ఒక్క అధికారి రైతు భరోసా కేంద్రాలకు వచ్చే రైతులకు సలహాలు సూచనలు ఇస్తూ, పంట పొలాల వద్దకు నేరుగా వెళ్లి పరిశీలించి జాగ్రత్తలు తెలియజేయాలని ఆదేశించారు. ప్రతి పంటను ఈ క్రాప్‌లో నమోదు చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ఆర్బీకేలను ఇంకా పటిష్ఠపరచబోతున్నామన్నారు. గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్ సర్టిఫికేషన్‌ను కూడా ప్రతి రైతన్నకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వర్షాలు పడక కరువు వెంబడిస్తుండేదని, కానీ నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి వర్షాలు సంవృద్ధిగా పడుతున్నాయన్నారు. అలాగే గతంలో రైతుల బీమా చెల్లించిన ప్పటికీ 3 సంవత్సరాలకో, నాలుగు సంవత్సరాలకో కొద్దోగొప్పో అందించేవారన్నారు. కాని నేడు ఖరీఫ్‌లో డ్యామేజీ జరిగితే వచ్చే రబీలోనే పరిహారం అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో రైతులకు పెద్దపీట వేస్తున్నారన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు వచ్చే విధంగా యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్, ఏడీ కవిత, వ్యవసాయ అధికారులు సుధాకర్, మల్లిక, క్రిష్ణచైతన్య, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

### పేదలకు సేవ చేయడమే నా ఆశయం

రాజంపేట రూరల్ : పేదలకు అండగా ఉంటూ వారికి సేవ చేయటమే తన ఆశయమని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి తెలియజేశారు. మండల పరిధిలోని ఆకేపాడులోని ఆకేపాటి ఎస్టేట్‌లో ఇటీవల నిర్వహించిన ఉచిత నేత్ర శిబిరంలో మొదటి విడత ఆపరేషన్ చేయించుకున్న వారికి బుధవారం శంకర నేత్రాలయ వైద్య బృందం పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను జెడ్పీ చైర్మన్ ఆకేపాటి పర్యవేక్షించారు. అదే విధంగా ఆపరేషన్ చేయించుకొని పరీక్షలకు వచ్చిన వారి కంటి చూపు, ఆరోగ్యంపై ఆరా తీశారు. అనంతరం పరీక్షల కోసం వచ్చిన వారికి భోజన సదుపాయం కల్పించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలను స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆకేపాటి తెలియజేశారు.



కంటి పరీక్షల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఆకేపాటి

## చవితి వేడుకలకు అనుమతులు తప్పనిసరి

- ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు నిర్వాహకులు సహకరించాలి
- పీస్ కమిటీ మీటింగ్‌లో డీఎస్పీ మహబూబ్ బాషా



మాట్లాడుతున్న డీఎస్పీ మహబూబ్ బాషా

రాయచోటి టౌన్ : ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమయ్యే వినాయక చవితి పండుగ, నిమజ్జన ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకుందామని రాయచోటి డీఎస్పీ మహబూబ్ బాషా పీస్ కమిటీ సభ్యులకు తెలియజేశారు. బుధవారం రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనంపై పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. వినాయకుడి ప్రతిమలు పెట్టే ముందు పోలీసు వారి అనుమతి తీసుకోవాలని చెప్పారు. నిమజ్జనాలు ఎన్ని రోజులకు నిర్వహిస్తారో.. ఎక్కడ నిర్వహిస్తారో సమాచారమివ్వాలన్నారు. మండపంలో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మైక్‌లు పెట్టాలని సూచించారు. రాష్ట్రమంతటా 30 యాక్టు అమలులో ఉంది కాబట్టి ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్నేహపూరిత వాతావరణంలో ఉత్సవాలు ఉండాలని కోరారు. అలాగే నిమజ్జన ప్రదేశానికి పిల్లలను తీసుకెళ్లరాదన్నారు. పెద్ద పెద్ద వినాయకుడి ప్రతిమలు పెట్టే మంటపాలకు అగ్నిమాపక శాఖ అధికారుల అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. నిమజ్జనాల సమయంలో మద్యం సేవించకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొనే విధంగా పీస్ కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

**భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకోండి**

గాలివీడు : భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో హిందూ, ముస్లింలు వినాయక చవితి పండగను జరుపుకుందామని మండల ఎస్‌ఐ శివకుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న వినాయక విగ్రహాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఊరేగింపులు, డీజేలు, అల్లర్లు లేకుండా సమీప కుంటల్లో, చెరువులు వినాయకుడి విగ్రహాలు నిమజ్జనం చేయాలని కోరారు.

## ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు



ఓబులవారిపల్లె: ఉపాధ్యాయుడు నారాయణను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



సంబేపల్లె: ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఉపాధ్యాయులు పాల్గొన్న విద్యార్థులు

సంబేపల్లె : ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. సంబేపల్లె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు బుధవారం ఉదయం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన తెలుగు ఉపాధ్యాయిని సరస్వతీ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు వెంకటరామరాజు, రామయ్యలను పూలమాల, దుశ్శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నరసింహారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. తమ పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం**

ఓబులవారిపల్లె : చిన్నఓరంపాడు ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి.నారాయణను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ తమ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నారాయణ జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడం హర్షనీయమని, తోటి ఉపాధ్యాయులు ఆయన్ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సూచించారు. అనంతరం నారాయణను ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### రక్తదానం, అన్నదానం



రాజంపేట టౌన్: రక్తదాన శిబిరాన్ని సందర్శిస్తున్న గాలివీటి మదన్‌రెడ్డి

రాజంపేట టౌన్ : పట్టణంలోని కాకతీయ విద్యాసంస్థల ప్రాంగణంలో బుధవారం వైఎస్సార్ సీపీ నాయకుడు గాలివీటి విజయ సాగర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కౌన్సిలర్ రాఘవేంద్రవర్మ, శివమణిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న, రక్తదాన శిబిరాలను పోలా వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. రాఘవరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రేమలత, రఘు యాదవ్, సుమన్, సునీల్, పోలీ రమేష్, విష్ణు, కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఆకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**రక్తదానం**

సిద్దవటం : శీతల గంగమ్మ ఆలయ ఆవరణలో పార్టీ నేతలు ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన విజయసాగర్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు గజమాల వేసి సత్కరించారు. కేక్ కట్ చేశారు. రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా 22 మంది పార్టీ కార్యకర్తలు రక్తదానం చేశారు. కార్యక్రమంలో బొగ్గిడి సుబ్బారెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, శివారెడ్డి, టి.సుబ్బారెడ్డి, లక్ష్మిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, టి.సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, వెంకట శేషారెడ్డి అభిమానుల

వీరబల్లె (రాయచోటి టౌన్) : వీరబల్లె మండల కేంద్రంలో రాజంపేట వైఎస్సార్ సీపీ నాయకులు విజయ సాగర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. బుధవారం ఆయన స్వగృహంలో ఆయన తండ్రి మాజీ ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, చిన్నాన్న ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

### పెండింగ్ సొమ్మును విడుదల చేయండి

పుల్లంపేట : మరుగుదొడ్ల నిర్వహణ కోసం పెండింగ్‌లో ఉన్న నగదును రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎస్‌బీవీడీ సభా జూనియర్ కళాశాల ఎదుట ఆందోళన నిర్వహించారు. పీడీఎస్‌యూ నేత ఎం.అంకన్న మాట్లాడుతూ అమ్మ ఒడి పథకంలో పాఠశాలల పారిశుధ్య నిర్వహణకు ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధులను విడుదల చేయాలని కోరారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటి వద్దకే వైద్య సేవలు

రామాపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకంలో ప్రజల వద్దకే ఆరోగ్య సేవలు అందే విధంగా దేశంలోనే మన రాష్ట్రం నిలిచిందని మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎప్పుడు లేనివిధంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల అభ్యున్నతి కోసం పని చేస్తున్నారన్నారు. అమ్మ ఒడి, విద్యాదీవెన, ప్రజారోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం, పేద మహిళల కోసం జగనన్న చేయూత పలు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం గ్రామాల్లోనే విలేజ్ క్లినిక్ ఏర్పాటు చేసి డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, మండల ప్రత్యేకాధికారి సృజన, ఎంపీడీఓలు హైదర్‌వలి, మండల వైద్యాధికారి విజయకుమార్, తహసీల్దార్ అరవిందకిషోర్, సూరం వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు నాగభూషన్‌రెడ్డి, వెంకటరెడ్డి, సుబ్బయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

**విజయవంతం చేయండి**

పెనగలూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో వైద్య సిబ్బంది, సచివాలయ సెక్రటరీలతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య సేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి గ్రామ సచివాలయ పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రజలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలను నమోదు చేసుకొని నివేదిక ఇవ్వాలన్నారు. ఈనెల 29వ తేదీ వరకు గ్రామాలలో తిరిగి ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నయో తెలిపితే వారికి వైద్య సేవలు అందించవచ్చన్నారు. పలు అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీఎం నిరంజన్ సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**గ్రామాల వద్దకే వైద్య సేవలు**

పుల్లంపేట : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఈనెల 30వ తేదీ నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ప్రతి గ్రామంలో వైద్యసేవలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సానే శేఖర్, డాక్టర్ మనోజ్ చంద్రలు తెలిపారు. బుధవారం జగనన్న సురక్ష ఆరోగ్యంపై వారు మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్ త్యాగరాజు మాట్లాడుతూ వలంటీర్లు, ఏఎన్ఎంలు, సీహెచ్‌ఓలు, ఇంటింటికి తిరిగి సమాచారాన్ని సేకరిస్తే ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. గ్రామ సచివాలయాలు, హెల్త్ క్లినిక్‌లలో వైద్య పరీక్షలు చేయనున్నట్లు వారు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఈనెల 30వ తేదీన కొమ్మనవారిపల్లి, అక్టోబర్ 3న కొత్తపేట, 5న పీవీజీపల్లి, 7న జాగువారిపల్లి, 9న అప్పారాజుపేట, 11న టీ కమ్మపల్లి, 16న తిప్పాయపల్లి, 18న అనంతంపల్లి, వత్తలూరు, 20న అనంతసముద్రం ప్రాంతాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలకు కార్యక్రమాన్ని వివరించి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహకుమార్, ఎంఈఓ తిరుమలరావు, ఎంపీడీఓ రఘురాం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.